# రాధ

శ్రీమతి పవని భ్రమరాంబ

రాధ మానవ దృష్టికి కేవలం వెర్రిది. ఆమెకీ మానవలోకం వెర్రిది. సృష్టినే అభినందిస్తుంది. ఆనందిస్తుంది. సృష్టిలోవుండే పవిత్రమహత్తర సందేశాన్ని పరిశీలించి పరామర్శించదలచింది. ఫలితం. అప్పుడామె హృదయమేసుమం నూతనమనోజ్ఞకోమలం. ఇప్పుడో ... కఠిన కర్కశపుశిల ... ఎంతమార్పు. కాలవైపరీత్యానికి కర్తలెవరు ...

పరువెత్తుచున్నది. చేరిందా మల్లెగుబురలను. సాయంకాలంమల్లెలు మనసుకల ప్రతిమానవుని హృదయ సౌధాన్ని మత్తు రంగుతో మెరిగిస్తున్నయి.

"నా భావమల్లెల్లారా మళ్లీ పుష్పించారా ... ఏమాపరిమళము! ఆ నూత్న సోయగము! ఆ మానముద్రవలన మానవ హృదయాలకు ఎంతగంభీరభావాల్ని ప్రసాదిస్తున్నారు ....

అయ్యో నిన్నమీవలెనే తలలెత్తి తమ సౌందర్యభావాల్ని తదితరులకు ప్రసాదించిన ఆ కోమలభావ గర్భితకుసుములు ప్రచండభాస్కరుని ప్రజ్వల, కిరణాగ్ని హోత్రాలకు తాళజాలక మాడిమంటి పాలైనవి రాధ – ఆవేదన ... కళ్ల వెంబడి నీళ్లురాలుతున్నయి. "మరలరేపు" గిర్రిన తిరిగి వెళ్లి పోయింది.

కౌముది కౌగిట్లోకి కప్పించిన ప్రపంచం కాపురానికివచ్చింది. ఆ కాంతులకు సెలయేరు దాని పరిసరాలు వింతరంగులతో మెరుస్తున్నయి. ఆదృశ్యసౌందర్యం అవలోకించి ఆనందించుట అప్రయత్నంగా లభ్యమవుతుందా ...

ఆసెలయేటిగాన నైపుణికి తన కేకలు శృతిచేస్తూచేరిందా చేడి సెలయేటిని. ఎవరోకాదు–మతిలేని మనరాధ, వికృతంగా నవ్వు ... "దీనికేనానీకింతగర్వం మానవ పశుపక్ష్యాదులు నీవులేకపోతే నశిస్తాయని సృష్టిలో గొప్పదాన్ననికదూ. ఉహూ! పాపం, నీకునయాల్ని ప్రసాదించుంటే నీపరిసరాల్ని చూచయినా గర్వోపశమనంచేసుకొనేదానివేమో."

ఆ తీరాన్నే నడుస్తుంది. ఇసుకతిన్నె వెనుక ఇద్దరువ్యక్తులు. ఒకముదుసలి, పనునారేడులబాలుడు – గురుశిష్యులు. ప్రపంచానుభవాల్ని భోదిస్తున్నాడు శిష్యునికి. పోతుంది కేకలువేస్తూ దారినిదాటి. వెనుదిరిగి చేరింది వారిని. గురువుపెదవుల మీదమందహాసం, చేష్టలు దక్కిచూస్తున్నాడా బాలుడుమాత్రం.

"లోకం కంటకప్రాయం ... దాంతో నాకు నిమిత్తంలేదు. వీరుడానికి సంబంధించినవారేలేండి, వెళ్లిపోండి. నాకు కోపం అసహ్యంకలిగిస్తున్నారు. పలకరేం! నన్నే వెళ్ళమంటున్నారుకదూ!"

పకపక నవ్వుతూ దోసెడు మన్ను తీసింది. రెండశ్రువులు రాల్చి మరలమన్ను మంటిలోకలిపింది.... మందహాసం చేసి చరచరా వెళ్లిపోయింది.

గురువునయనాలు మాత్రం పూర్వ దృష్టితో అర్థంచేసికొన్నట్లు రెండశ్రుబిందువులురాల్చాయి.

విస్మయనేత్రాలతో ఆమె వెళ్లేబాటను తిలకిస్తున్నాడా బాలుడు మాత్రం. చూస్తున్నాడు ఇంకా చూస్తున్నాడు ... మరీ, చూస్తున్నాడు అర్థంచేసికోనేందు కసమర్థుడౌతున్నాడా పడుచుని, "ఆమె వెఱ్ఱిదా?" ఆనేప్రశ్న అతని హృదయాన్ని తొలుస్తున్నది. ఆవేదనగాగురువు వంకచూస్తాడు. "ఏంటినాయనా నీ సంశయం?" ప్రశ్నిస్తాడు గురువు, "ఆమె వెర్రిదా బాబా?" నిట్టూరుస్తాడు గురువు. "హుం, వెర్రిది సత్యాన్వేషణలో జీవితార్పణ చేసిన అభాగిని-అర్థంచేసికోలేని అల్పప్రపంచానికి ఆమె వెర్రిది - అదొక విషాదగాథ" "ఏంటి బాబా ఆ విషాదగాథ?"

"వినాలని కుతూహలంగావుందా ... ఆలాగయితే విను"......

"అదిఒక పల్లె. ఆమె తండ్రి గ్రామాధికారి. అందరికీ ఆదర్శకుటుంబం. సదాచారసంపన్నుడయిన సాంబమూర్తికిచాలా కాలం సంతానంలేక చిట్టచివరన ఈమె జన్మించి రాధా నామధేయంవహించింది. ఆదంపతుల మురిపెపుకొమరితె రాధ అల్లారుముద్దుగా పెంపబడుతోంది .... అలాగే...

కాలశకటంకదలుతోంది జీవత చక్రాలుతిరుగుతున్నయి. వాటివేగాని కెవరు అడ్డు తగిలి ఆపగలరు.

రాధకు పండ్రెండవ సంవత్సరం ప్రవేశించింది. యవ్వనారంభం, వచ్చీరాని జ్ఞానం, సంస్కృత విద్యాభ్యాసం చేస్తోంది.

అప్పుడు సాంబమూర్తులు రాధావివాహానికై తగు ప్రయత్నాలు నెరపటం మొదలెట్టారు. తల్లి కుమార్తెను హెచ్చరిస్తోంది అప్పుడప్పుడు. ఎందుకో తేనిపోని ఈ జిజ్ఞాస. "వివాహమట."

"రాధా నీ వివాహంకొరకు బాబయ్యా నేను ఏలా తంటాలుపడుతున్నామో ... ఆ సర్వేశ్వరుడు మనయందుంటే మా రాధకు మంచిభర్త లభిస్తాడు" అని మురిసింది తల్లి.

"అమ్మా అప్పుడే వివాహంచేసికొని ఏంచేయాలి సంస్కృతం చదువుకుంటుండ రాదా".

(సశేషము)